



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
మే 25, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



# 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీ

**పీ-4 అమలుతో ఆ లక్ష్యాన్ని అందుకుంటాం**

**అమరావతి, తిరుపతి, కర్నూలుకు విశాఖ మోడల్!**

**టెక్నాలజీ అభివృద్ధికి శీఘ్రగతిన ప్రణాళికలు**

**డిజిటల్ మౌలిక కల్పనల్లో ఆదర్శంగా నిలిచాం**

**కుటుంబానికో పారిశ్రామికవేత్త.. మా నినాదం**

**2047నాటికి భారత్ మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ**

న్యూఢిల్లీ: స్వాతంత్ర్యం సిద్ధించి వందేళ్లు పూర్తి చేసుకునేనాటికి 'వికసిత్ భారత్' లక్ష్యాలకు అనుగుణంగా నడిచేందుకు... ఇందులో దేశానికే మార్గదర్శకంగా నిలిచేందుకు ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. 'స్వర్ణాంధ్ర విజన్ 2047' ద్వారా ఆవిష్కరణలు, డిజిటల్ మౌలిక సదుపాయాలు, స్థిరమైన అభివృద్ధి

2లో

# కేంద్ర రాష్ట్రాలు కలసికట్టుగా సాగాలి

## అప్పుడు ఏ లక్ష్యమూ అసాధ్యం కాదు

- నీతి ఆయోగ్ భేటీలో సీఎంలకు పిలుపు
- రాష్ట్రానికో ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రం
- ప్రగతి వేగం పెంచుదామన్న ప్రధాని




2లో

న్యూఢిల్లీ: కేంద్రం, రాష్ట్రాలను 'టీమిండియా'గా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. అవి కలసికట్టుగా పని చేస్తే ఏ అభివృద్ధి లక్ష్యమూ అసాధ్యం కాబోదని ధీమా వెలిబుచ్చారు. శనివారం ఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ పాలక మండలి 10వ భేటీకి ఆయన సారథ్యం వహించారు. వికసిత భారత్%-%2047 థీమ్‌తో భేటీ సాగింది. 31 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులు, ప్రతినిధులు భేటీలో పాల్గొన్నట్టు నీతి ఆయోగ్ సీఈఓ బీవీఆర్ సుబ్రమణ్యం వెల్లడించారు. పశ్చిమబెంగాల్, బిహార్, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాలు పాల్గొనలేదని తెలిపారు. ఆపరేషన్ సిందూర్ అనంతరం ముఖ్యమంత్రులతో మోదీ సమావేశమవడం ఇదే తొలిసారి. ప్రతి రాష్ట్రంలో కనీసం ఒక ప్రపంచస్థాయి పర్యాటక కేంద్రం ఏర్పాటయ్యేలా కృషి చేయాలని ఈ సందర్భంగా ప్రధాని సూచించారు. పహల్గాం ఉగ్ర దాడి లక్ష్యాల్లో జమ్మూకశ్మీర్‌లో పర్యాటకాన్ని దెబ్బ తీయడం కూడా ఉన్న నేపథ్యంలో ఈ సూచన ప్రాధాన్యం సంతరించుకుంది. "ప్రతి గ్రామం, ప్రతి మున్సిపాలిటీ, ప్రతి నగరం, ప్రతి రాష్ట్రమూ ప్రగతి సాధించడమే మన లక్ష్యం కావాలి. అప్పుడు దేశమంతా దానంతటదే వృద్ధి చెందుతుంది. గడువు లోపలే వికసిత భారత్ లక్ష్యాన్ని చేరుకుంటాం. ఆ దిశగా అభివృద్ధి పనుల వేగం మరింత పెంచుదాం. 140 కోట్ల పైచిలుకు భారతీయుల

- మిగతా 2వ పేజీలో

# తెలంగాణ ప్రాజెక్టులకు సహకరించండి

- బందరు పోర్టు-హైదరాబాద్ డ్రైపోర్టు.. గ్రీన్ ఫీల్డ్ హైవేను మంజూరు చేయండి
- ఐఎస్ఎమ్ ప్రాజెక్టును ఆమోదించండి
- రక్షణ రంగ ప్రాజెక్టులకు మద్దతివ్వండి
- ప్రధాని మోదీకి సీఎం రేవంత్ విజ్ఞప్తి



న్యూఢిల్లీ: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పలు ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్ మెట్రో రైలు రెండో దశ, ప్రాంతీయ రింగ్‌రోడ్డు, రింగ్ రైలు తదితర ప్రాజెక్టులు కార్యరూపం దాల్చేందుకు కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. శనివారం ఢిల్లీలో నీతి ఆయోగ్ సమావేశం అనంతరం సీఎం రేవంత్‌రెడ్డి ప్రధానితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి దృష్టికి సీఎం తీసుకెళ్లిన అంశాలు మెట్రో రైలు ఫేజ్-1లో 69 కిలోమీటర్ల నిడివితో మూడు కారిడార్లు ఉన్నాయి. నగరంలోని ఇతర ప్రాంతాలకు మెట్రోను తక్షణం విస్తరించాల్సిన అవసరం ఉంది. ఫేజ్%-%2 కోసం కేంద్రానికి ప్రతిపాదనలు సమర్పించాం. ఇందులో 76.4 కిలోమీటర్ల నిడివితో 5 కారిడార్లు ఉంటాయి. కేంద్రం,

2లో

## నిషేధిత భూములకూ

# ప్రత్యేక పోర్టల్

- ఎక్కడ రిజిస్ట్రేషన్ చేసినా సమాచారం
- ఫిర్యాదులొస్తే.. అధికారులపై చర్యలు
- గ్రామ పాలనాధికారుల పరీక్షకు పకడ్బందీగా ఏర్పాట్లు

మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి




2లో

హైదరాబాద్: నిషేధిత జాబితాలోని భూములు రిజిస్ట్రేషన్ కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. భూభారతి తరహాలో ప్రత్యేకంగా పోర్టల్ ఏర్పాటు చేశామని, నిషేధిత భూముల వివరాలను అందులో పొందుపరుస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా

- నేడు ఎన్డీయే భేటీకి హాజరు
- ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశం
- సిందూర్, కులగణనపై తీర్మానాలు

న్యూఢిల్లీ,:ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శనివారం రాత్రి ఢిల్లీకి వెళ్లారు. ఆదివారం ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగే ఎన్డీయే పాలిత రాష్ట్రాల సీఎంలు, డిప్యూటీ సీఎంల సమావేశంలో పాల్గొన నున్నారు. ఈ సమావేశం అశోకా హొటల్లో ఉదయం

# హస్తినకు వెళ్లిన పవన్



# తెలంగాణకు పట్టిన దెయ్యం రేవంత్... శని కాంగ్రెస్




**ఒక్కోసారి వాళ్లంతట వాళ్లే బయటపడ్తరు**

**లేఖ రాయడం పెద్ద విషయమేమీ కాదు**

**పార్టీలో అంతర్గతంగానే మాట్లాడాలి**

**ఎంత పెద్ద నేతలైనా ఇదే సూత్రం: కేటీఆర్**

**ఫామ్‌హౌసకి ఎవర్నీ రానివ్వని కేసీఆర్?**

2లో

# అల్మాస్గూడ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం

**అల్మాస్గూడ ఏడవ డివిజన్లో 25 మంది లబ్ధిదారుల ఎంపిక... లబ్ధిదారులకు ఐదేసి లక్షల రూపాయల నిధుల మంజూరు**

**లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపిన బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి**







బాలాపూర్, వార్త మిర్రర్

అల్మాస్ గూడ గ్రామ పరిధి 24 వ డివిజన్ జయశంకర్ కాలనీలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణం మొదలు పెడుతున్న సందర్భంగా భూమి పూజకు హాజరై లబ్దిదారులకు కాంగ్రెస్ పార్టీ తరపున బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. అల్మాస్ గూడ గ్రామ పరిధి 7 డివిజన్లలో సొంత స్థలం ఉన్న వారిని గుర్తించి 25 మంది ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారులు గా ఎంపిక చేసి ఒక్కొక్కరికి 5 లక్షల చొప్పున నిధులు మంజూరు చేస్తూ వార్డ్ అధికారుల తో కలసి ప్రొసిడింగ్ పత్రాలు అందజేశారు . అయితే ఈ ఇందిరమ్మ లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని వార్డ్ అధికారులు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరన్నర కాలంలోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఒక్కో హామీ ,వాగ్దానాలు నెరవేరుస్తున్న క్రమంలో ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు నాలుగు లక్షల మంది ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవటానికి నిధులు మంజూరు చేయటం, పేదోడి సొంతింటి కల నెరవేర్చటం సీఎం రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వానిదే ఈ ఘనత అని నవారు మల్లారెడ్డి అన్నారు. నిజానికి ఎప్పటి నుండో సొంతిల్లు కోసం ఎదురుచూస్తున్న సామాన్య ప్రజల కల సాకారం చేయటం ద్వారా ఎన్నికల ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీ దని, సీఎం రేవంత్ రెడ్డి దేనని ఈ సందర్భంగా నవారు మల్లారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారులతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి ,రామిడి శ్రీనివాస్ రెడ్డి ,జి లక్మయ్య గౌడ్ ,శ్రీనుచారి ,శంకర్ ,చంద్రం ,సాయి ,రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

# ఆర్టీసీ డ్రైవర్ ఉద్యోగిగా- సామాజిక సేవలు

# -బీసీ కులాల బలోపేతంకై ముందడుగు వేస్తున్న యువ నేత.

**బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా పలు ఉద్యమాలలో కీలక పాత్ర – గణం నరసింహ కురుమ**

**బహుజన నాయకుడు గణం నరసింహ పై వార్త మిర్రర్ ప్రతినిధి ప్రత్యేక కథనం..??**



సంస్థాన్ నారాయణపురం మండలం కొత్తగూడెం గ్రామ పంచాయతీ మారుమూల గ్రామం కుర్మగూడెం గ్రామానికి చెందిన గణం నర్సింహ్మ కురుమ సామాజిక సేవా కార్యక్రమాలలో తనదైన శైలిలో బీసీ రాజ్యాధికారకై అనేక ఉద్యమాలు, కురుమ యువ చైతన్య నాయకుడిగా ముందడుగు1999 లో తన సొంత గ్రామం కొత్తగూడెంలో రాజీవ్ గాంధీ యువజన సంఘం స్థాపించి సంఘం ప్రధాన కార్యదర్శిగా మొదలైంది. గ్రామంలోని యువత ను చెడుదు మార్గాల వైపు వెళ్లకుండా యువతను చైతన్యం చేయడం గ్రామ అభివృద్ధి లో ఎక్కడ అవినీతి అన్యాయం జరిగిన అక్కడికి వెళ్లి ప్రశ్నించి, న్యాయం జరిగే వరకు పోరాటం చేసేవారు. రాజకీయ రంగ ప్రవేశం తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి.!2000 సంవత్సరం లో రాజకీయల వైపు వెళ్లడం తెలుగుదేశం పార్టీలో చేరి కొత్తగూడెం గ్రాను శాఖ తెలుగుదేశం పార్టీ మండల కమిటీ నిర్మాణం కోసం హడక్ కమిటీ మెంబర్ గా అదే సంవత్సరం మండల ప్రచార కార్యదర్శిగా 2007 సంవత్సరంలో సంస్థాన్ నారాయణపురం మండలం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా పార్టీకి ఎన్నో సేవలను చేశారుపంచాయతీ పాలకవర్గ సభ్యుడిగా స్వగ్రామానికి సేవలు.!2001 సంవత్సరం లో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో వార్డు మెంబర్ గా పోటీ చేసి గెలుపొందడం జరిగింది. గ్రామ పంచాయితీ వార్డు మెంబెర్ గా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు అందరికీ అందేలా అనేకమంది పేదలకు రేషన్ కార్డులు, పెన్షన్లు, మహిళా సంఘాల కు సబ్సిడీ లోన్లు, దీపం కనెక్షన్లు, ప్రభుత్వం నుంచి పేదలకు వచ్చే గృహ నిర్మాణాలు, అనేక రకాలుగా ప్రభుత్వం నుండి వచ్చే పథకాలలో పేదలకు అన్యాయం జరుగకుండా తన సేవలు అందించారు, అదేవిధంగా ప్రభుత్వం నుంచి గ్రామ అభివృద్ధి నిధులు రాబట్టడంలో విశేష కృషి చేశారు. అలాగే తెలుగుదేశం పార్టీలో వివిధ పదవులు పొంది పార్టీ బలోపేతం నకు తన శక్తి మేరకు పని చేసి పార్టీ జిల్లా, రాష్ట్ర, నాయకులతో మెప్పు పొందారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆర్టీసీలో ఉద్యోగం రాజకీయాలకు స్వస్తి.!2009 సంవత్సరం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థలో డ్రైవర్ గా ఉద్యోగం రావడంతో రాజకీయాలకు స్వస్తి పలకడం జరిగింది. ఆర్టీసీ డ్రైవర్ గా తన విధులు నిర్వహించు కుంటు ఆర్టీసీ కార్మికుల సమస్యలపై స్పందించడం అధికారుల నుండి కార్మికులకు ఇబ్బం దులు ఎదురు అయితే వారికి న్యాయం జరిగేలా కార్మిక సంఘాల నాయకులతో కలిసి పోరాటం లో భాగస్వామి అవుతూ 2019 సంవత్సరం నవంబర్ నెలలో జరిగిన 55 రోజుల ఆర్టీసీ కార్మికుల సమ్మె లో ప్రముఖ పాత్ర పోషించి తన సొంత మండల మైన సంస్థాన్ నారాయణపురం పరిసర గ్రామాల ఆర్టీసీ ఉద్యోగుల మండల కమిటీ కోకన్వీనర్ గా ఎన్నుకోబడ్డారు. మండల కేంద్రంలో వివిధ రాజకీయ నాయకులను, విద్యార్థి సంఘాల నాయకులను, కులసంఘాలను ఉద్యోగం సంఘాల నాయకుల అందరిన్నీ కలుపుకొని ఆర్టీసీ సమ్మెను వివిధ రకాలుగా నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఆ సమయంలో చౌటుప్పల్, సంస్థాన్ నారాయణపురం,నల్గొండ లలో 10 సార్లు అరెస్ట్ అయ్యారు.మలిదశ ఉద్యమంలో ముందుండి మిలియన్ మార్చ్ ఉద్యమంలో కీలక పాత్ర.!ఆర్టీసీ సమ్మెలో భాగంగా హైదరాబాద్ ట్యాంకుబండ్ పై మిలియన్ మార్చ్ ఉద్యమానికి ముందు ఉండి నడిచారు, తన గ్రామం నుండి హైదరాబాద్ మిలియన్ మార్చ్ కు వెళ్లే సమయంలో పోలీసుల నిర్బంధంలను తప్పించుకొని హైదరాబాద్ బ్యాంకుబండ్ వద్ద ఉన్న ఐదు అంచెల బారికేడ్లు ముళ్ళకంచేల అన్నిటినీ దాటుకుని మందలాది ముంది కార్మికుల తో ట్యాంకుబండ్ చేరుకొని ఆర్టీసీ కార్మికుల ఉద్యము. చరిత్రను చాటారు, ఆర్టీసీ డ్రైవర్ గా ఉద్యోగం- సామాజికవేత్తగా అనేక సేవా కార్యక్రమాలు.!వృత్తి రీత్యా ఆర్టీసీ డ్రైవర్ ఉద్యోగం చేసుకుంటూ అనేరకాలుగా సేవ కార్యక్రమలు నిర్వహించారు. తను చదువుకున్న పాఠశాల విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం చేయడానికి పెట్లు పంచడం అలాగే రిపబ్లిక్ డే పంద్రాఆగస్టు సమయంలో క్రీడ నైపుణ్యం ఉన్న విద్యార్థులకు తన సొంత ఖర్చుతో బహుమతులు ప్రధానం చేస్తుంటారు. అలాగే ఆనాథ పిల్లలకు తన శక్తి కొద్దీ బియ్యం దానం చేయడం ఆర్థిక సాయం చేస్తుంటారు.కురుమ గూడెం ముద్దుబిడ్డ–కురుమ యువ చైతన్య సమితికి నాయకత్వం.!2020 సంవత్సరం లో తన కులం సంఘం అయిన కురును యువ చైతన్య సమితికి సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షులు ఎన్నుకోబడ్డారు. కురుమ యువ చైతన్య సమితి మండల అధ్యక్షులు గా తన కులం వారిని రాజకీయాలు, రాజ్యాధికారం, వైపు పయనిచేలా ప్రభుత్వాల నుండి లభించే పథకాలు దక్కలంటే కులస్తుల నిర్వహించ వలసిన కార్యక్రమాలు మండలం లో అనేక సమావేశాలు






నిర్వహించారు. కురుమల ఐకాన్ అయిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ గారి విగ్రహాన్ని మండల కేంద్రంలో ఏర్పాటు చేసి, అప్పటి హిమాచల్ ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ గారి చేతుల మీదుగా ఆవిష్కరణ గావించి వేలాదిమంది కురుములతో మొట్టమొదటి సారి సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో వారి బహిరంగ సభ నిర్వహించారు. బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా జాజుల శ్రీనివాస్ గౌడ్ సారధ్యంలో బీసీ సంక్షేమ సంఘం లో చేరిక.!2021 సంవత్సరం లో జాజుల శ్రీనివాస్ గౌడ్ సారధ్యంలో నడుస్తున్న బీసీ సంక్షేమ సంఘంనకు, నారాయణపురం మండల అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ గారిచే నియామకం పొంది మండలం లో బీసీ సంక్షేమ కార్యక్రమాలు అనేకం చేస్తు వెనుకబడిన కులాలకు చెందిన వారందరినీ కలుపుకుని రాబోయే కాలంలో బహుజన రాజ్యాధికారం సాధించి గోల్కొండ కోట మీద బహుజన జెండా వేగురవేయ దానికి ఉద్యమాలు నిర్వహించారు. కులగణన చేపట్టాలని దేశ రాజధాని ఢిల్లీలో బిసి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యమ పోరాటంలో ఢిల్లీ వెళ్లి పాల్గొన్నారు. మండలం లో బిసిల కు ఎలాంటి ఇబ్బందులు వచ్చిన అన్యాయం జరిగిన నేను ఉన్నాను అంటూ వారి వద్దకు. వెళ్లి వారికీ ధైర్యం చెప్తు వారికి న్యాయం జరిగేలా విశేష కృషి చేస్తున్న విషయాన్నీ గుర్తించి అనతికాలంలోనే తేది 05/11/2023 లో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి గా నియామకం చేయడం జరిగింది. రాష్ట్ర కార్యదర్శి గా తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో జరిగిన బిసిల హక్కుల కోసం కులగణన కోసం జరిగిన దేశ రాజధాని ఢిల్లీలో కాగ్రెస్ పార్టీ కేంద్ర కార్యలయం ముందు జరిగిన ధర్నాలో, అదేవిధంగా హర్యానా, పంజాబ్, అమృత్ సర్ లలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బహుజనుల చైతన్యం కోసము అలాగే తన కులం అయిన కురుమ కులంలో ఉన్న వారందరికీ అందుబాటులో ఉండి ప్రత్యక్షంగా పరోక్షంగా ఆర్థికంగా సేవా కార్యక్రమాలు చేస్తూ ఉన్నారు అటు తన వృత్తి ధర్మమైన డ్రైవర్ ఉద్యోగాన్ని ఇటు సామాజిక సేవని రెండిటిని బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకెళుతున్నారు గణం నరసింహ కురుమ ..వృత్తి ధర్మాన్ని కాపాడుతూ బీసీ రాజ్యాధికారమే లక్ష్యంగా మరిన్ని ఉద్యమాలు చేపడుతూ సామాజిక సేవా కార్యక్రమాలను ఇలాగే కొనసాగించాలని కోరుకుంటూ.. గణం నరసింహ కురుమ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గొల్లూరి గణేష్ సాగర్




## సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించిన - బండారి లక్ష్మారెడ్డి

నాచారం, మే 24 ( వార్త మిర్రర్ ) :

రాఘవేంద్ర నగర్ అల్ అక్సా మసీదు రోడ్డు అలాగే చర్చ్ రోడ్డు లో కొత్తగా 35 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిమెంటు రోడ్డు నిర్మాణ పనులను ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి పనులు ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక బస్తివాసులు చాలాకాలంగా పరిష్కారం గానీ భూగర్భ డ్రైనేజీ మస్యను అలాగే మంచినీటి సమస్యలను పరిష్కరించి ఈరోజు రోడ్డు కూడా మంజూరు చేయించినందుకు కృతజ్ఞతగా కార్పొరేటర్ మరియు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈ బాలకృష్ణ, ఏఈ లు కీర్తి, వినీత్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మల్లేష్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, ప్రీతి రెడ్డి, యాదగిరి, రాజబాబు, రామ్ చందర్, గణేష్, సుగుణాకర్ రావు, అజ్మీరి శ్రీనివాస్, సంపత్ యాదవ్, జయరాజ్, చంద్రశేఖర్, హరి ప్రసాద్, కుమార్, యాకి మరియు అలక్స మసీదు పెద్దలు, బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది.



## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

నాచారం, మే 24 ( వార్త మిర్రర్ ) :

ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని మల్లాపూర్ కు చెందిన ఎండి.మిస్బా అనారోగ్య సమస్యతో బసవతారకం ఆసుపత్రిలో చికిత్స చేపించాలని కాంగ్రెస్ నాయకులు నెమలి అనిల్ కుమార్ తెలియజేయడంతో అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహాయ నిధి పథకం కింద ఎల్ ఓ సి ద్వారా ?500000/-(ఐదు లక్షలు)రూపాయలు మంజూరు చేయించి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు శ్రీకాంత్ రెడ్డి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల అభ్యాస ఫలితాలను మెరుగుపరిచి

## పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచే విధంగా కృషి చేయాలి

**పూర్వ ఎంఈఓ మోటివేషన్ స్పీకర్ గుర్రం వెంకటేశ్వర్లు**






యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో ఉపాధ్యాయుల ఓరియంటేషన్ సమావేశంలో ఉపాధ్యాయులకు వారి వృత్తిపరమైన అభివృద్ధికి మరియు మూల్యాంకన పద్ధతులను విద్యార్థులకు బోధించాలని తరగతి విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు, ప్రభావంతమైన బోధన పద్ధతులు, తరగతి గదిలో సాంకేతికతను సమగ్ర పరచడం లాంటి విషయాల గురించి అవగాహన కల్పించారు, విద్యార్థుల అభ్యసన ఫలితాలను మెరుగుపరిచి ప్రభుత్వ పాఠశాలల లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలి అన్నారు పూర్వ ఎంఈఓ మోటివేషన్ స్పీకర్ గుర్రం వెంకటేశ్వర్లు ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్స్, స్థానిక ఎంఈఓ, ఉపాధ్యాయులు 130 మందికి పైగా పాల్గొన్నారు



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి

## ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

**- ఎమ్మెల్యే బిఎల్ఆర్**

మిర్యాలగూడ మే 24:- (వార్త మిర్రర్) దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల్లో ఉపాధ్యాయులకు నిర్వహించ బడ్డ ఐదు రోజుల శిక్షణ కార్యక్రమ ముగింపులో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ మాట్లాడుతూ తల్లిదండ్రుల తర్వాత పూజింపబడే స్థానం ఉపాధ్యాయులదేనని పేర్కొన్నారు.ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో ప్రతి ఉపాధ్యాయుడు గల విద్యార్థుల ఇంటి వద్దకు వెళ్లి తల్లిదండ్రులను ఒప్పించి విద్యా హామీ ఇచ్చి విద్యార్థులను తీర్పించాలని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ఎక్కువ నమోదు చేయించిన ఉపాధ్యాయులను గుర్తించి కనివిని ఎరుగని రీతిలో ఉపాధ్యాయ దినోత్సవం రోజు సన్మానిస్తామని ఉపాధ్యాయులందరూ పోటీపడి పనిచేయాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో దశలవారీగా పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే బిఎల్ఆర్ 5 రోజుల శిక్షణ కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్ గా వ్యవహరించిన 8 మంది ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తానని కార్యక్రమంలో మిర్యాలగూడ దామరచర్ల, అడవిదేవులపల్లి మండలాల విద్యాధికారులు లావూరి బాలునాయక్, మాలోత్ బాలాజీనాయక్, ఆర్.వరలక్ష్మి, రిసోర్స్ పర్సన్స్ మక్బూల్ అహ్మద్, గులాం అహ్మద్, అంబటి శ్రీను, శ్రీనివాస్రెడ్డి, సైదిరెడ్డి, సాగరయ్య, తులసిరామ్, రఘు పాల్గొన్నారు.

# అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ ఎన్నో అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చింది... మాజీ మంత్రి జగదీష్ రెడ్డి





సికింద్రాబాద్, వార్తా మిర్రర్ మే 24 ....తెలంగాణ రాష్ట్రం నీళ్లు, నిధులు, నియామకాలు అనే అంశంపై ఓయూ లోని ఈసీఈ ఆడిటోరియం హాల్లో సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి పాల్గొని గత పది సంవత్సరాలు జరిగినటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిన ఘనత కేసీఆర్ కు తుందని పేర్కొన్నారు. అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో అబద్ధాలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి ప్రజలను నమ్మించి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని రాకుండా చేశారని ఆరోపించారు. వారికి తోడుగా బిజెపి నాయకులకు కూడా వారికి వంత పాడుతూ గత ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఓడగొట్టారని ఆరోపించారు. ఇప్పుడు ఎక్కడికి వెళ్ళినా కేసీఆర్ను ఓడగట్టుకుని తప్పు చేసామని ప్రజలు అనుకుంటున్నారని తెలిపారు. అనంతరం మరొక వక్త సీనియర్ జర్నలిస్ట్ టంకశాల అశోక్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ఉద్యమ ట్యాగులైన నీళ్లు నిధులు నియామకాలు అన్నారు. ముఖ్యంగా యూనివర్సిటీలో ఉన్నటువంటి రీసెర్చ్ స్కాలర్స్ గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా ఉండే తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత నీళ్ల విషయంలో కావచ్చు నిధుల విషయంలో కావచ్చు నియామకాల విషయంలో కావచ్చు ఏ విధంగా అభివృద్ధి జరిగిందో ఇక్కడ రీసెర్చ్ చేసినటువంటి విద్యార్థులు ఈ అంశాలపై రీసెర్చ్ చేసి తెలంగాణ సమాజానికి వివరించాలన్నారు. అదేవిధంగా మరొక అతిథి టిఎన్జీవో మాజీ అధ్యక్షులు దేవి ప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగాల విషయంలో గత ప్రభుత్వంపై ఆబద్ధాలు ప్రచారం చేయడంలో కాంగ్రెస్ పార్టీ ముందంజలో ఉందని ఉద్యోగాలు ఇచ్చి కూడా గత బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పుకోలేకపోయిందని ఇకనైనా మనం మేల్కొనాలని కోరారు. ఈ విషయాలను మేధావులకు విద్యార్థులకు మహిళలకు వివరించాల్సిన అవసరం ఉందని లేదంటే అబద్దాలు చెప్పే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మళ్లీ అబద్దాలు చెప్పే అవకాశం ఉంది కాబట్టి. ఇంకొకసారి తప్పు జరగకుండా చూసుకోవాలని దీనికి ముందు వరుసలో విద్యార్థులే ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమానికి తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్, గౌరవ అతిథులుగా సీనియర్ జర్నలిస్ట్ టంకశాల అశోక్, టీఎన్జీవో మాజీ అధ్యక్షుడు దేవీ ప్రసాద్, రిటైర్డ్ ఇంజనీర్స్ సంఘం ప్రతినిధి టి. వెంకటేశం, అడ్వకేట్ జేఏసీ ఉపేందర్, టిఎస్ఎఫ్ ఫౌండర్ ఒంటెద్దు నర్సింహ రెడ్డి, యోగి జర్నలిస్ట్ యూనియన్ నాయకులు యోగి, నాయకులు వల్లా ప్రవీణ్ రెడ్డి, తెలంగాణ విద్యార్థి ఉద్యమ నాయకులు డాక్టర్ వల్ల ముల్లు మల్ల కృష్ణ బీఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వదాల సతీష్, జిల్లా నాగయ్య, మాజీ బీసీ కమిషన్ మెంబర్ ఉపేందర్, అదేవిధంగా జర్నలిస్టు యోగి, నెవురి సర్మేందర్ రెడ్డి, తోట్ల స్వామి యాదవ్, వీరబాబు, సుందర్, మంద సురేశ్, జంగం అవినాష్, కోతి విజయ్, సిగ వెంకట్, నవీన్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, బావ భాస ర్ జంగయ్య, నాగారం ప్రకాంత్, రమేష్, హరిబాబు, అవినాష్, నాగేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

# విద్యను వ్యాపార వస్తువుగా మారుస్తున్న పాలకులు

**పేదలకు నాణ్యమైన విద్య అందని ద్రాక్షలా మారింది**

**చౌటుప్పల్ ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతులు**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 24

ప్రయివేటు,కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రభుత్వ కనుసన్నల్లో నడుపుతూ ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ పేదలకు నాణ్యమైన విద్యను పాలకులు దూరం చేస్తున్నారని ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం అన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక రాజకీయ శిక్షణా తరగతుల్లో మాట్లాడుతూ విద్యను వ్యాపార వస్తువుగా మార్చి పేద మధ్యతరగతి విద్యార్థులకు అందని ద్రాక్షలా మారుతుందాన్నారు.కార్పొరేట్ విద్యా సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా ఫీజులను యదేచ్ఛగా పెంచుకుంటున్నా విద్యా సంబంధిత అధికారులు, పాలకులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాలకు కూడా ఎలాంటి అనుమతులు లేకున్నా నారాయణ, చైతన్య వంటి కార్పొరేట్ విద్యాసంస్థలు ఆవహించాయి. ప్రభుత్వాన్ని నడిపే మంత్రులు,ఎంపీ,ఎమ్మెల్యే,టీచర్ ఎం.ఎల్.సి లు విద్యా సంస్థలను నడిపిస్తూ విద్యను వ్యాపారం చేస్తుంటే పేద విద్యార్థులకు ఎం న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వాలు మారినా పాలకుల బుద్ధి మారడంలేదని




అన్నారు. ఇప్పటివరకు తెలంగాణా రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేకపోవడం విదపై పాలకులకు ఉన్న చిత్త శుద్ధి కనబడుతుందని అన్నారు. వెంటనే ప్రయివేటు, కార్పొరేటు విద్యా సంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించి అందరికి సమాన నాణ్యమైన విద్యను అందించాలని అన్నారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఇ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడ్య రాజు, చౌటుప్పల్ మండల కార్యదర్శి తెగుల్ల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, ఈర్ల రాహుల్,పుట్టల ఉదయ్ కుమార్,పొట్లచెర్వు గాయత్రి,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 2029 నాటికి పేదరికం లేని రాష్ట్రంగా ఏపీ

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్యాలతో జాతీయ అభివృద్ధికి ఏపీ దోహద పడుతుందని తెలిపారు. 'వికసిత్ భారత్ 2047' సాకార పథంలో ఆంధ్రప్రదేశ్ ముందుందని పేర్కొన్నారు. 2.4 ట్రిలియన్ డాలర్ల ప్రగతి లక్ష్యంతో రాష్ట్రాభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. వికసిత్ భారత్ లక్ష్యంలో భాగంగా 2029 నాటికి రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. పీ 4 ద్వారా ఈ లక్ష్యాన్ని అందుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీలోని 'భారత మండపం'లో శనివారం ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన జరిగిన నీతీ ఆయోగ్ 10వ పాలక మండలి సమావేశంలో సీఎం చంద్రబాబు ఏపీ అభివృద్ధిపై నివేదిక సమర్పించారు. వృద్ధిరేటు, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, రెండు, మూడో శ్రేణి నగరాల అభివృద్ధి వంటి వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్రంలో టెక్నాలజీ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను ప్రస్తావించారు. డిజిటల్ గవర్నెన్స్‌లో గూగుల్ ఏఐ టెక్నాలజీ వినియోగిస్తున్నామన్నారు. ప్రతి కుటుంబానికీ ఫ్యామిలీ బెనిఫిట్ డిజిటల్ పాస్‌బుక్ సృష్టిస్తున్నామని చంద్రబాబు వివరించారు. టాటా ఇన్నొవేషన్ హబ్, ఏఐ ఆధారిత పాలన ద్వారా ఏపీ స్టార్టప్‌లకు, ఉద్యోగ సృష్టికి మార్గదర్శకంగా మారిందని తెలిపారు. సర్క్యులర్ ఎకానమీ, అభివృద్ధి వికేంద్రీకరణ, మిషన్ కర్మయోగి వంటి కార్యక్రమాల ద్వారా సమగ్రాభివృద్ధిని ఆంధ్రప్రదేశ్ సాధిస్తోందన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థ గత పదేళ్లలో పదో స్థానం నుంచి నాలుగో స్థానానికి చేరుకుందని, త్వరలోనే మూడో స్థానానికి వెళ్తుందని చంద్రబాబు ఆశాభావం వ్యక్తంచేశారు. డిజిటల్ ఇండియా, జీఎస్టీ, స్టార్టప్ ఇండియా, పీఎం గతిశక్తి, జల్‌జీవన్ మిషన్ వంటి జాతీయ సంస్కరణలు అభివృద్ధికి దోహదం చేశాయని వివరించారు. ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా ప్రతి కుటుంబానికి అందుతున్న లబ్ధిని ఏపీ ప్రభుత్వం డిజిటల్‌గా ట్రాక్



చేస్తోందన్నారు. 'వన్ ఫ్యామిలీ-వన్ ఆంత్రప్రెన్యూర్' కార్యక్రమం ద్వారా నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాల పెంపునకు కృషి చేస్తున్నామని తెలిపారు. 175 నియోజకవర్గాల్లో 175 ఎంఎ సఎంఈ పార్కులు, వన్ డిస్ట్రిక్ట్- వన్ పార్క్‌ను ప్రవేశపెడుతున్నామని చంద్రబాబు వివరించారు. పహల్గాం ఉగ్రదాడిలో మరణించినవారికి నీతీ ఆయోగ్ సమావేశంలో సీఎం చంద్రబాబు నివాళులు అర్పించారు. మోదీ ధీరత్వం, అద్భుత నాయకత్వంతోనే 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైందని కొనియాడారు. యుద్ధ వాతావరణం నెలకొన్న సంక్షోభ సమయంలో ప్రధాని మోదీ ధైర్యంగా నాయకత్వం వహించారని సీఎం ప్రశంసించారు. నీతీ ఆయోగ్ సమావేశంలో ఏపీ అభివృద్ధికి సంబంధించిన అంశాలను బ్లూ ప్రింట్ (ప్రణాళిక) ద్వారా సీఎం చంద్రబాబు వివరించారు.

# నిషేధిత భూములకూ ప్రత్యేక పోర్టల్

(మొదటి పేజీ తరువాయి)

నిషేధిత జాబితాలో ఉన్న భూమిని రిజిస్ట్రేషన్ చేస్తే క్షణాల్లో హైదరాబాద్‌లోని రిజిస్ట్రేషన్ శాఖ ప్రధాన కార్యాలయంలో తెలిసిపోయేలా ఆన్‌లైన్ వ్యవస్థను ఏర్పాటు చేశామన్నారు. నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేసినట్లు అధికారులపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిషేధిత భూములు, రిజిస్ట్రేషన్ల స్లాట్ బుకింగ్, గ్రామ పాలనాధికారుల పరీక్ష తదితర అంశాలపై శనివారం ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. గ్రామ పాలనాధికారుల ఎంపిక కోసం ఆదివారం నిర్వహించనున్న పరీక్షకు 5వేల మంది హాజరుకానుండగా, 33జిల్లా కేంద్రాల్లో పకడ్బందీగా ఏర్పాట్లు చేశామన్నారు. వీలైనంత త్వరగా వీరి సేవలను అందుబాటులోకి తెస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో స్లాట్‌బుకింగ్ అమలు చేస్తున్నామన్నారు. ఇప్పటివరకు స్లాట్‌బుకింగ్ ద్వారా 36వేల రిజిస్ట్రేషన్లు జరిగినట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్లు అధికంగా జరిగే పటాన్‌చెరు, యాదగిరిగుట్ట, గండిపేట, ఇబ్రహీంపట్నం, సూర్యాపేట, జడ్చర్ల, మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు సిబ్బందిని నియమించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.





# హస్తినకు వెళ్లిన పవన్

(మొదటి పేజీ తరువాయి)

10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ జరగనుంది. ఎన్డీయే సమావేశానికి 20 రాష్ట్రాల ముఖ్యమంత్రులు, 18 మంది ఉప ముఖ్యమంత్రులు హాజరు కానున్నారు. ఇందులో కేంద్ర మంత్రులు అమిత్ షా, జేపీ నడ్డా, రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటారు. ఈ భేటీలో రెండు తీర్మానాలను ఆమోదించనున్నారు. ఆపరేషన్ 'సిందూర్'ను విజయవంతంగా నిర్వహించిన భారత రక్షణ దళాలు, ప్రధానిని అభినందించడం, త్వరలో చేపట్టే జనగణనలో కులగణన నిర్వహించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి ఎన్డీయే సీఎంలు అభినందనలు తెలిపే తీర్మానాలను ఆమోదించనున్నారు. ఈ భేటీకి సీఎం చంద్రబాబు హాజరు కాలేకపోతున్నారు. ముందే నిర్ణయించిన షెడ్యూల్ ఉండటంతో నీతి ఆయోగ్ సమావేశం తరువాత ఢిల్లీ నుంచి ఏపీకి తిరిగి వచ్చారు.

# తెలంగాణకు పట్టిన దెయ్యం రేవంత్... శని కాంగ్రెస్




హైదరాబాద్:పార్టీలో అంతర్గతంగా మాట్లాడాల్సిన విషయాలు, అంశాలను అంతర్గతంగానే మాట్లాడాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎవరైనా, ఏ హోదాలో ఉన్నా అలాగే చేయాలని చెప్పారు. ఈ సూత్రం పార్టీలోని అందరికీ వర్తిస్తుందన్నారు. కేసీఆర్ చుట్టూ దయ్యాలు చేరాయని చెల్లెలు కవిత వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో శనివారం విలేకరుల సమావేశంలో కేటీఆర్ ఆమె వ్యాఖ్యలపై స్పందించారు. నేషనల్ హెరాల్డ్ వ్యవహారంపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన ఆయన తప్పనిసరి పరిస్థితుల్లో చెల్లెలి వ్యాఖ్యలపై ముక్తసరిగా స్పందించారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, ఎవరైనా తమ సూచనలు, సలహాలను ఏ విధంగానైనా తమకు ఇవ్వొచ్చని చెప్పారు. పార్టీ అధ్యక్షుడిని నేరుగా కలవొచ్చని, పార్టీ వేదికలు కూడా ఉన్నాయని, పార్టీ ఆఫీస్ బేరర్స్‌లో ఎవరినైనా కలిసి చెప్పే అవకాశం ఉందని గుర్తు చేశారు. సలహాలు, సూచనలను లిఖిత రూపంగా, మౌఖికంగానైనా చెప్పొచ్చన్న ఆయన అంతర్గత విషయాలను మాత్రం అంతర్గతంగానే మాట్లాడాలన్నారు. కవిత వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ, కేసీఆర్ దేవుడైతే దయ్యం ఎవరంటూ విలేకరులు ప్రశ్నించగా, తెలంగాణకు పట్టిన దయ్యం రేవంత్, రాష్ట్రానికి పట్టిన శని కాంగ్రెస్ అని కేటీఆర్ బదులిచ్చారు. దయ్యాన్ని, శనిని ఎలా వదిలించుకోవాలనేదే తమ లక్ష్యమని కేటీఆర్ సమాధానం చెప్పారు. లేఖలు రాయడం పెద్ద విషయంగా భావించి బాధ పడాల్సిన అవసరం లేదన్నారు. పార్టీలో కోవర్టులు ఉన్నారంటూ కవిత చేసిన వ్యాఖ్యల గురించి విలేకరులు ప్రస్తావించగా, అన్ని పార్టీల్లోనూ కోవర్టులు ఉంటారని, రేవంత్‌రెడ్డికి కూడా తమ పార్టీలో ఉంటే ఉండొచ్చని, సమయం వచ్చినప్పుడు వాళ్లెవరో తెలుస్తుందని, ఒక్కోసారి వారంతట వారే బయట పడతారని వ్యాఖ్యానించారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరును చేర్చిందని, ఇది రాష్ట్రానికి చాలా అవమానకరమని కేటీఆర్ అన్నారు. రేవంత్‌రెడ్డి 2015లో ఓటుకు నోటు కుంభకోణానికి పాల్పడితే ఇప్పుడు సీటుకు రూటు కుంభకోణానికి పాల్పడ్డారని ఆరోపించారు. రేవంత్ రూ.50 కోట్లు ఖర్చు పెట్టి పీసీసీ అధ్యక్ష పదవి కొనుక్కున్నారని స్వయంగా కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పష్టంగా చెప్పారని తెలిపారు. ఇప్పుడు ఈడీ చార్జిషీటులో ఎవరెన్ని డబ్బులు ఇచ్చారో, ఏ పదవిని ఎంతకు అమ్ముకున్నారో స్పష్టంగా చెబుతోందన్నారు. ఈడీ చార్జిషీటులో రేవంత్‌రెడ్డి పేరు ఉన్నందున నైతికత ఉంటే ముఖ్యమంత్రి పదవి నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులైనా స్పందించి రేవంత్‌తో రాజీనామా చేయించి నిష్పక్షపాతంగా విచారణకు సహకరించాలని అన్నారు. రేవంత్‌కు ఇద్దరు బాస్‌లని, రాహుల్, మోదీలను ప్రసన్నం చేసుకోవడానికే ఆయన తరచూ ఢిల్లీ వెళ్తున్నారని వ్యాఖ్యానించారు. బిల్డర్లు, కాంట్రాక్టర్లతో దందాలు, ఢిల్లీ బాస్‌లకు వేల కోట్ల చందాలు త ప్ప సీఎంగా రేవంత్ ఏమీ చేయలేదన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో చార్జిషీటులో పార్టీ ముఖ్యమంత్రి పేరు ఉంటే రాహుల్‌గాంధీ స్పందించరేమని ప్రశ్నించారు. సీఎం జపాన్ పర్యటనకు వెళ్లినప్పుడే తమకు అనుమానం వచ్చిందని, ఆ సమయంలోనే ఈడీ రాహుల్, సోనియాగాంధీలను ఏ1, ఏ2గా చేర్చిందని తెలిపారు. అప్పుడు దేశంలోని కాంగ్రెస్ నేతలంతా స్పందించారని, రేవంత్ మాత్రం ఇప్పటివరకు స్పందించలేదని అన్నారు. చార్జిషీటులో పేరున్న కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్‌ను పదవి నుంచి తొలగించాలని కర్ణాటక బీజేపీ డిమాండ్ చేస్తోందని, తెలంగాణ బీజేపీ మాత్రం రేవంత్‌రెడ్డి విషయంలో మౌనంగా ఉంటోందని ప్రస్తావించారు. బీజేపీ, కాంగ్రెస్ మధ్యసంబంధాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవాలని సూచించారు. బీజేపీ ఎంపీలు చేస్తున్న భూ దందాలకు ముఖ్యమంత్రి వత్తాసు పలకడమే ఈ మౌనానికి కారణమని అనుమానం వ్యక్తం చేశారు. రేవంత్ బిల్డర్ల దగ్గర నుంచి చదరపు అడుగుకు రూ.200 చొప్పున వసూలు చేస్తున్నారని చెప్పారు. అవినీతి వ్యవహారాల మీద నెల రోజుల పాటు వేచి చూస్తామని, అప్పటికీ కేంద్రం స్పందించకుంటే బీఆర్ఎస్ కార్యాచరణలోకి దిగుతుందని ప్రకటించారు. నేషనల్ హెరాల్డ్ విషయంలో ముఖ్యమంత్రిపై విచారణకు ఆదేశించాలని గవర్నర్‌ను కలిసి కోరతామని చెప్పారు. సీఎం విచారణకు హాజరు కావాల్సిందేనని, ప్రజాక్షేత్రంలో దోషిగా నిలబడాల్సిందేనని, చేసిన తప్పులకు శిక్ష అనుభవించాల్సిందేనని అన్నారు.



## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ లకు కిట్ల పంపిణీ:

కల్వకుర్తి మే 24 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి మండలం ముకురాల గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది. ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు కల్వకుర్తి మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బావండ్ల మధు, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, పూరీ రమేష్,ముకురాల గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు రేరయ్య, జంగయ్య, షఫీ,శరత్, మల్లేష్,పరశు రాములు, మల్లేష్, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన తహాశీల్దార్

కల్వకుర్తి ఊర్కొండ మే 24 వార్త మిర్రర్ ప్రతినిధి:-ఊర్కొండ మండలంలోని తహాశీల్దార్ కార్యాలయంలో తిమ్మన్నపల్లి గ్రామానికి చెందిన లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను తహాశీల్దార్ యూసుఫ్ ఆలీ,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రామంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి వీరస్వామి లు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి ఆదేశానుసారం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ... సబ్బండ వర్గాల ప్రజలకు అండగా ఉందన్నారు. పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మీ పథకం ఆర్థికంగా ఎంతో తోడ్పాటును అందిస్తుందని తెలిపారు. మహిళల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందించాడం ప్రజాపాలన ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ రాఘవేందర్, మాజీ వార్డు మెంబర్ సల్వాది శేఖర్,పాతర్ల మధు, నాగేష్,తదితరులు పాల్గొన్నారు.



## విద్యానగర్ లో వీధిలైట్లు
## ప్రారంభించిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

కల్వకుర్తి మే 24 వార్త మిర్రర్ ప్రతినిధి:- కల్వకుర్తి పట్టణంలో విద్యానగర్ 11వ వార్డులో ఘనంగా లైట్లు ప్రారంభించిన మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలకు విద్య ఎంత అవసరమో విద్యుత్ కూడా అంతె అవసరం, ఎవరు కూడా చీకటిలో ఉండకూడదు, మానవ రాకపోకలకు ఆటంకం కలగకుండా ఉండాలంటే, మనవాళికి విద్యుత్ కూడా అంతే అవసరం కావున కాలనీలో ఏ ఒక్కరికి కూడా కరెంట్ కొరత ఉండకూడదు, అని ప్రతి కాలనీ కూడా వెలుతురుతో వెలుగుతూ ఉండాలని ఆయన పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో, కల్వకుర్తి టౌన్ ప్రెసిడెంట్ చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, పాండురంగారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రాహుల్, కానిస్టేబుల్ బాలు, సిత్తారి శ్రీను, వెంకటయ్య, ఆంజనేయులు యాదవ్ , కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.



## త్రికూటాలయంలో పంచముఖ
## లింగేశ్వరునికి ప్రత్యేక పూజలు చేసిన డి.ఈ.వో

### మన చారిత్రక వైభవాన్ని భావితరాలకు అందించాలి

### జగిత్యాల జిల్లా విద్యాధికారి కే రాము నాయక్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 24

మన దేశ చారిత్రక వైభవాన్ని భావితరాలకు అందించాల్సిన గురతర బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని జగిత్యాల జిల్లా విద్యాధికారి కే రాము అన్నారు. రాయికల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన పర్యవేక్షణ చేశారు. అనంతరం పట్టణంలోని చారిత్రక కట్టడమైన త్రికూట ఆలయాన్ని ఆయన సందర్శించి, దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశ సాంస్కృతిక చారిత్రక వైభవానికి ఆలయాలు ప్రతీక అని, ఆధ్యాత్మికత తో మానసిక ప్రశాంతత, సానుకూల దృక్కోణం అలవడుతుందని, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శం అని అన్నారు. ఆయనకు ఆలయ కమిటి పక్షాన ఆలయ కమిటీ చైర్మన్ మచ్చ శ్రీధర్, ప్రధాన అర్చకులు యం.సతీష్ శర్మ లు, ఉపాధ్యాయ సంఘాల పక్షాన టి.వై.ఎం.ఎస్.ఈ.యు. రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, తపస్ జిల్లా బాధ్యులు చెరుకు మహేశ్వర శర్మ, పి.ఆర్.టి యు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గాజెంగి రాజేశం, హిందూ ఉపాధ్యాయ సమితి జిల్లా బాధ్యులు డి జితేందర్ రెడ్డి, అక్కినపెల్లి సతీష్ , రాచర్ల శ్రీనివాస్, తదితరులు స్వామి వారి శేష వస్త్రాలు అందజేసి ఘనంగా సన్మానించారు.

# పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరగాలి


### - మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి



సంస్థాన్ నారాయణపూర్ మే 24:( వార్త మిర్రర్)కాంగ్రెస్ సర్కార్ ప్రతిష్టాత్మకంగా చెప్పుకుంటున్న ఆరుగ్యారెంటీలో ఒకటైన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో గందరగోళం నెలకొన్నదని సంస్థాన్ నారాయణపురం గ్రామ మాజీ సర్పంచ్ శికిలమెట్ల శ్రీహరి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనేక షరతులు పెట్టి అర్హుల జాబితాను క్రమంగా తగ్గిస్తుందని వారన్నారు.ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం కల్పించాలన్నారు. రాజకీయ పార్టీల తోటి సంబంధం లేకుండా ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో భాగంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఇందిరమ్మ కమిటీలను నియమించిన విషయం మనందరికీ తెలిసిందే. ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామస్థాయిలో అధికారులతో చర్చించి పారదర్శకంగా రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరగాలని వారన్నారు. మన పార్టీ వాడా,కాదా అని ఆలోచన చేస్తూ ఇండ్లు మంజూరు చేస్తున్నారని ఏకపక్షంగా ఎంపిక చేసే పద్ధతిని మార్చుకోవాలన్నారు. గ్రామంలో ఎవరైతే ఇండ్లు లేని నిరుపేదలున్నారో వారందరికీ ఇండ్లు మంజూరు చేయాలన్నారు.అర్హులైన నిరుపేదలందరికీ ప్రభుత్వ అధికారులపై విశ్వాసం ఉందని నిజమైన అర్హులకే ఇల్లు మంజూరు అవుతుందనే నమ్మకం ఉన్నదనే విషయాన్ని వారు గుర్తు చేశారు. గ్రామస్థాయిలో ఇందిరమ్మ కమిటీ పేర్లు గోప్యమే, అధికారులు ఇందిరమ్మ కమిటీ సభ్యులతో చర్చించిన సమావేశాలు గోప్యమే, అధికారికంగా బహిరంగంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులతో అధికారులు సమావేశం నిర్వహించి చర్చించిన దాఖలాలయితే కనబడటం లేదు. అధికార పార్టీ నేతల చుట్టూ తిరిగితేనే ఇందిరమ్మ ఇండ్లు వస్తాయనే విధానం, గ్రామాల్లో ప్రజల్లో చర్చ జరుగుతున్న విషయం అధికారులు గమనించాలి.నిజమైన అర్హులకు అన్యాయం జరిగితే ఊరుకునే ప్రసక్తేలేదని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎంపిక ప్రక్రియలో జరిగిన అవకతవకలపై పోరాటానికి సైతం సిద్ధమని వారన్నారు. రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ జరగాలన్నారు. అద్దె ఇళ్లలో ,ఇల్లు లేక నిలువ నీడ లేక అవస్థలు పడుతున్న నిజమైన అర్హులకు అన్యాయం జరిగితే ఎంత వరదాకైనా పోరాటనికి సిద్ధమని వారికి మా పార్టీ పరంగా అండగా ఉంటామని అన్నారు. అధికార పార్టీ నాయకులు పలుకుబడిని ఉపయోగించి ప్రభుత్వం నుంచి గ్రామానికి మరిన్ని ఇండ్లు తీసుకొచ్చే ప్రయత్నం చేయాలే తప్ప, గ్రామంలోని నిజమైన అర్హుల సంఖ్యను క్రమంగా తగ్గించే ప్రయత్నం చేయొద్దనే విషయాన్ని గుర్తు చేశారు. మా పార్టీ, మీ పార్టీ అనే ఆలోచన ధోరణి లేకుండా ఇల్లు ఉన్నదా లేదా అనే విషయాన్ని గుర్తించి సర్వే నిర్వహించి ఎంపిక ప్రక్రియ జరగాలన్నారు.ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరగకుంటే ప్రభుత్వ కార్యాలయాల ముందు నిజమైన అర్హులతో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా గ్రామస్తుల సమక్షంలో గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపికైన వారి జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయానికి అతికించాలన్నారు. నిజమైన అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరయ్యే వరకు మీ పక్షాన బిఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని ఈ సందర్భంగా వారు భరోసా కల్పించారు.

# విద్యార్థుల నైపుణ్యం అనుగుణంగా విద్యా బోధన చేయాలి

### జగిత్యాల ఎంఎల్ఏ డా.సంజయ్ కుమార్





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 24

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, రాయికల్ మండల ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల 5 రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమంలో పాల్గొని, ప్రసంగించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యం అనుగుణంగా బోధన చేయాలి. విద్యార్థులకు ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండి ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకొనె విధముగా తీర్చిదిద్దాలి.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ను పెంచాలి..బీద మధ్యతరగతి ప్రజలు చదివే పిల్లలకు ప్రైవేట్ కి దీటుగా ఉపాధ్యాయులు బోధన చేయాలి..ప్రతి ఉపాధ్యాయుడు కాలానికి అనుగుణంగా నూతన సాంకేతికత నేర్చుకొని,విద్య బోధన చేయాలి. ప్రిన్సిపల్ సెక్రటరీ యోగితా రాణా సైతం టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను సందర్శించాలని కోరారు.. సత్య సాయి ట్రస్ట్, ప్రభుత్వం ఆద్వర్యంలో పిల్లలకు రాగి జావ అందించాలని ప్రభుత్వన్నీ కోరడం జరిగింది. మహిళ డిగ్రీ కళాశాలకు 5 కోట్ల నిధులు మంజూరు, స్వయం ప్రతిపత్తి రావడం జరిగింది. గురువులు విద్య తో పాటు సంస్కృతి సాంప్రదాయాలు నేర్పాలి..చెడు అలవాట్ల పట్ల అవగాహన కల్పించాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారనీ, అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు, డి.ఈ.ఓ రాములు నాయక్, ఏం.ఈ.ఓ రాఘవులు, మాజీ ఏ.ఎం.సి ఛైర్మెన్ గన్నే రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ రాజేశం, అచ్యుత రావు, సీనియర్ నాయకులు కోల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు మహేంద్ర బాబు, చంద్ర తేజ, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## 12 ఇంటర్ కళాశాల గురుకులాలను
## ఎత్తివేయాలనే నిర్ణయాన్నీ వెనక్కి తీసుకోవాలి

### - ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్నాయక్



మిర్యాలగూడ మే 24:-:- రాష్ట్రంలో సాంఘీక సంక్షేమ శాఖ పరిధిలో 12 గురుకుల ఇంటర్మీడియట్ కళాశాలలు ఏత్తివేయాలనే నిర్ణయం తక్షణమే వెనక్కి తీసుకొవాలని ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు ఎం.జగన్నాయక్ డిమాండ్ చేశారు. శనివారం విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో గురుకులాలు ద్వారా పేద వర్గాలకు ప్రధానంగా అణగారిన విద్యార్థులకు ఇంటర్ విద్య అందుతోంది. కార్పోరేట్ పాఠశాలలు? కళాశాలలు లక్షల రూపాయల ఫీజులు వసూళ్లు చేస్తున్న నేపథ్యంలో గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు ఆసరాగా ఉన్నాయన్నారు. వాటిని ఇప్పుడు ఎత్తివేయడం ద్వారా పేద విద్యార్థులకు చదువు దూరం అవుతారన్నారు. పేద విద్యార్థులకు ఆసరాగా ఉన్న విద్యాసంస్థలను అభివృద్ధి చేసి మరింత మందికి అడ్మిషన్లు ఇచ్చి చదువు అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తోంది. తక్షణమే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు.



## మున్సిపాలిటీలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తాం


### - కమిషనర్ యూసుఫ్

మిర్యాలగూడ మే 24:- (వార్త మిర్రర్) జూన్ 2 నుండి మున్సిపాలిటీలో ప్రారంభం కానున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు గాను వివిధ శాఖల అధికారులతో చర్చిస్తున్నట్టు మున్సిపల్ కమిషనర్ ఎండీయూసుఫ్ విలేఖరులకు శనివారం తెలిపారు. వంద రోజుల్లో వైద్య శిబిరాలు, విద్యుత్ సరఫరా, తాగు నీటి సరఫరా, స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించాలన్న లలక్ష్యంగా కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఆయన తెలిపారు. సంపూర్ణంగా కార్యక్రమం నిర్వహించేందుకు ప్రజలు అధికారులు సహకరించాలని ఆయన కోరారు. ఆయన వెంట డిఈఈ వెంకన్న, శానిటరీ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, టిపిఎస్ అంజయ్య, రెవిన్యూ ఆఫీసర్ జి.జ్ఞానేశ్వరులున్నారు.

## కొత్తగా మంజూరైన రేషన్
## కార్డుదారులు, ఉచిత కరెంటు లబ్ధిదారులు ఆన్లైన్ చేసుకోవాలి



మిర్యాలగూడ , మే 24:-( వార్త మిర్రర్) కొత్తగా మంజూరైన రేషన్ కార్డులకు ప్రజాపాలన ఆరు గ్యారెంటీల పథకం 500 లకు గ్యాస్ సబ్సిడీ, 200 యూనిట్ల ఉచిత కరెంటు బిల్లు అమలు అవుతున్నదనీ ఆన్ లైన్ చేయించుకోవాలని మిర్యాలగూడ మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం.శేషగిరిశర్మ తెలిపారు. శనివారం విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటివరకు సుమారు 15 మంది వరకు కొత్త రేషన్ కార్డుదారులు ఆయా పథకాల అమలుకు ఆన్ లైన్ చేసుకున్నారన్నారు. ప్రజాపాలన ఆరు గ్యారెంటీల పథకం దరఖాస్తు యందు సబ్సిడీ 500 రూపాయలకు వంట గ్యాస్, 200 యూనిట్ల ఉచిత కరెంటు బిల్లు కొరకు ఇంతకు పూర్వం 2024 యందు దరఖాస్తు చేసుకొని రేషన్ కార్డు లేని వారికి పథకాలు అమలు కాలేదన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నూతన రేషన్ కార్డులను జారీ చేసినందున నూతనంగా జారీ చేసిన రేషన్ కార్డులకు ప్రజా పాలన పోర్టల్ కు అనుసంధానం చేసినందువలన పైన తెలిపిన పథకాలకు అప్లై చేసుకున్న వాళ్లకు సబ్సిడీ వర్తిస్తున్నదనీ కొత్తగా మంజూరైన రేషన్ కార్డుదారులకు పథకాలు అర్హులై ఉండి ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకొని ఉన్నట్లయితే మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలోని ప్రజా పాలన సేవా కేంద్రంలో నమోదు ఎడిట్ చేయించుకోవాలని కోరారు.



## రోడ్లు, భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి
## కి జన్మదిన శుభాకాంక్షలు చెప్పిన మోత్కూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు.

వార్తా మిర్రర్ మోత్కూరు మే 24

రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖమంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపుట్టినరోజుసందర్భంగా మంత్రివర్యులను కలిసి శుభాకాంక్షలు తెలి య చేశారు:జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి. సమీర్ కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచ్ పైళ్ల నర్సిరెడ్డి తండా సత్తయ్య, తీగల నరసింహారెడ్డి,బీసు శ్రీకాంత్,కారుపోతుల వెంకన్న,అడ్వకేట్ యుగంధర్,మండల ప్రధాన కార్యదర్శి భూషిపాక రమేష్,ముసిపట్ల గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లు రమేష్,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు అన్నపు పద్మ,కుర్మిల ప్రమీల మరియు ఇతర నాయకులు.మంత్రివర్యులకు పుష్పగుచ్ఛాలు అందజేస్తూ, ఆయుధారోగ్యంతో ఉన్నత పదవుల్లో కొనసాగాలని ఆకాంక్షించారు.

